

# వినాయక వ్రతకల్పము

## పూజా సామాగ్రి

పసుపు, కుంకుమ, తమలపాకులు, అగరవత్తులు, వక్కలు, కర్పూరం, గంధం, అక్షింతలు, కొబ్బరికాయలు, కలశము.

వినాయకుని మట్టిప్రతిమ లేక విగ్రహము.

పంచామృతము - అనగా ఆవుపాలు, ఆవుపెరుగు, ఆవునెయ్యి, తేనె, పంచదార అన్ని కలిపినది.

దీపములు - తైలం, నెయ్యి

వస్త్రములు - ప్రత్తితో చేయవచ్చు.

మధుపర్కాలు - ప్రత్తితో చేయవచ్చు

యజ్ఞోపవీతం - ప్రత్తితో చేయవచ్చు

పసుపుముద్దతో వినాయకుడిని చేయవలెను. ఒకపీట మీద కొద్దిగా బియ్యము పరచి, పూర్ణకుంభములో (వెండి చెంబులో) కొత్త బియ్యమువేసి, వినాయకుని విగ్రహము పెటి అలంకరించండి.

మామిడాకులు, వివిధరకాల ఆకులు, లేతగడ్డి ఆకులు, వివిధరకాలపూవులు, పళ్ళు, పాలవెల్లి, గొడుగు.

మహానైవేద్యం - నేతితో చేసిన 12 రకాల వంటకాలు

వీలుకాకపోతే వారి వారి శక్తి కొలది రకరకాల పిండివంటలు చేయవచ్చు.

తర్వాత మంచినీటితో గ్లాసు, గ్లాసులో పూవు, ఉద్ధరిణ (చెంచా) ఉంచుకోవాలి.

## ఆచమ్యః

ఓం కేశవాయ స్వాహా - ఓం నారాయణాయ స్వాహా - ఓం మాధవాయస్వాహా

అని మూడుమార్లు ఆచమనము చేసి మూడుసార్లు నీటిని లోనికి పుచ్చుకొని ఈ క్రింది కేశవనామాలు చెప్పండి.

ఓం గోవిందాయనమః విష్ణవే నమః మధుసూదనాయనమః, త్రివిక్రమాయనమః, వామనాయనమః, శ్రీధరాయనమః, హృషీకేశాయనమః, పద్మనాభాయనమః, దామోదరాయనమః, సంకర్షణాయనమః, వాసుదేవాయనమః, ప్రద్యుమ్నాయనమః, అనిరుద్ధాయనమః, పురుషోత్తమాయనమః, ప్రద్యుమ్నాయనమః, అనిరుద్ధాయనమః, పురుషోత్తమాయనమః, అధోక్షజాయనమః, నారసింహాయనమః, అచ్చుతాయనమః, జనార్ధనాయనమః, ఉపేంద్రాయనమః, హరయేనమః, శ్రీకృష్ణాయ నమః

శుక్లాంబరధరం విష్ణుం - శశివర్ణం చతుర్భుజం ।

ప్రసన్నవదనం ధ్యాయే - త్సర్వవిఘ్నోపశాంతయే ॥

## వినాయక ప్రార్థన

సముఖశ్చైకదంతశ్చ - కపిలో గజకర్ణకః

లమ్బోదరశ్చ వికటో - విఘ్నరాజో గణాధిపః

ధూమకేతు ర్గణాధ్యక్షః - ఫాలచన్ద్రో గజాననః

వక్రతుండ శ్శూర్పకర్ణో - హేరమ్బ ః స్కన్దపూర్వజః

షోడశైతాని నామాని - యః పఠే చ్ఛ్రుణుయా దపి

విద్యారమ్భే వివాహేచ - ప్రవేశే నిర్గమే తథా,

సంగ్రామే సర్వ కార్యేషు విఘ్నస్తస్య న జాయతే.

అభీప్సితార్థసిద్ధ్యర్థం - పూజితో య స్సురై రపి,

సర్వవిఘ్నచ్ఛిదే తస్మై - గణాధిపతయే నమః

## ప్రాణాయామః

ఓం దైవీ గాయత్రీ ఛందః ప్రాణాయామే వినియోగః

ఓం భూః ఓం భువః ఓం సువః ఓం మహః ఓం జనః ఓం తపః ఓం సత్యం-

ఓం తత్సవితుర్వరేణ్యం - భర్గోదేవస్య ధీమహిః ధియో యో నః

ప్రచోదయాత్. ఓం మాఉపోజ్యోతీ రసోఉమృతం బ్రహ్మ భూర్భువః సువరోమ్.

మమ ఉపాత్తసమస్తదురితక్షయద్వారా శ్రీపరమేశ్వరప్రీత్యర్థం శుభే శోభన ముహూర్తే శ్రీ మహావిష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య ఆద్యబ్రహ్మణః ద్వితీయపరార్థే శ్వేతవరాహకల్పే వైవస్వతమన్వంతరే కలియుగే ప్రథమపాదే జంబూద్వీపే భరతవర్షే భరతఖండే మేరోర్దక్షిణ దిగ్భాగే (మీరుండే ప్రదేశం పేరు చెప్పుకోండి) సమస్తదేవతా బ్రాహ్మణ హరిహరసన్నిధౌ అస్మిన్ వర్తమానవ్యావహారిక చాంద్రమానేన శుభ సంవత్సరే దక్షిణాయనే వర్షఋతౌ భాద్రపదమాసే శుక్లపక్షే చతుర్థ్యాం శుభవాసరే, శుభనక్షత్రే శుభయోగే శుభకరణే ఏవం గుణవిశేషణ విశిష్టాయాం శుభతిథౌ ( మీ పేర్లు చెప్పుకోండి) అస్మాకం సహకుటుంబానాం క్షేమస్థైర్య విజయాయురా రోగ్యైశ్వర్యాభి వృద్ధ్యర్థం - ధర్మార్థకామ మోక్ష చతుర్విధ పురుషార్థఫల సిద్ధ్యర్థం - పుత్రపౌత్రాభివృద్ధ్యర్థం ఇష్ట కామ్యార్థ సిద్ధ్యర్థం మనోవాంఛాఫలసిద్ధ్యర్థం సమస్తదురితోపశాంత్యర్థం సమస్త మంగళావ్యాప్త్యర్థం శ్రీ వరసిద్ధివినాయక దేవతా ముద్దిశ్య వరసిద్ధివినాయక ప్రీత్యర్థం కల్పోక్త ప్రకారేణ యావచ్ఛక్తి ధ్యానావాహనాది షోడశోపచార పూజాం కరిష్యే - తదంగ త్వేన కలశపూజాం కరిష్యే కలశే గంధ పుష్పాక్షతై రభ్యర్చ్య కలశస్యోపరి హస్తం నిధాయ.

పంచపాత్రయందలి నీటిని తాకవలయును. కుంకుమ, గంధం బోట్లు కలశానికి పెట్టి, కలశానికి అక్షింతలు అద్ది, కలశంలో ఒక పూవు వేసి కలశం మీద చేయి ఉంచండి.

## కలశపూజ

కలశస్యముఖేవిష్ణుః కంఠే రుద్రస్సమాశ్రితః

మూలే తత్రస్థితో బ్రహ్మ మధ్యే మాతృగణాస్మృతాః

కుక్షౌతు స్సాగరా స్సర్వే సప్తద్వీపా వసుంధరా.

ఋగ్వేదో యజుర్వేద స్సామవేదో హ్యథర్వణః

అంగైశ్చ సహితాస్సర్వే కలశాంబు సమాశ్రితాః

ఆయాంతు దేవ పూజార్థం దురిత క్షయ కారకాః

గంగేచ యమునేచైవ గోదావరి సరస్వతి,

నర్మదే, సింధు కావేరి జలేఽస్మిన్ సన్నిధిం కురు
కలశోదకేన పూజాద్రవ్యాణి, దేవమండప మాత్మానం సంప్రోక్ష్య
(కలశమందలి జలము లో పూవు తీసుకొని పూజావస్తువులమీద దేవుని మీద మీ నెత్తిమీద చల్లుకోండి).
తదంగత్వేన వరసిద్ధి వినాయక ప్రాణప్రతిష్ఠాపనం కరిష్యే.

## ప్రాణప్రతిష్ఠ

అసునీతే పున రస్మాసు చక్షుః
పునః ప్రాణ మిహ నోధేహి భోగమ్,
జ్యో కృశ్యేమ సుర్య ముచరంత -
మనుమతే మృడయా న స్వస్తి.
అమృతం పై ప్రాణా అమృత మాపః ప్రాణానేవ యథాస్థాన ముపహ్వాతి.
స్వామిన్ సర్వజగన్నాథ - యావత్పూజావసానకమ్ ।
తావత్త్వం ప్రీతిభావేన - బింబేఽస్మిన్ సన్నిధిం కురు ॥
ఆవాహితో భవ, స్థాపితో భవ, సుప్రసన్నోభవ, వరదో భవ,
ఆవకుంఠితో భవ, స్థిరాసనం కురు, ప్రసీద, ప్రసీద ప్రసీద.

## పూజావిధానము

భవసంచితపాపౌఘ - విధ్వంసనవిచక్షణం ।
విఘ్నాంధకారభాస్వంతం - విఘ్నరాజ మహం భజే ॥
ఏక దంతం శూర్పకర్ణం - గజవక్త్రం చతుర్భుజం ।
పాశాంకుశధరం దేవం - ధ్యాయే త్సిద్ధివినాయకమ్ ॥
ఉత్తమం గణనాథస్య - వ్రతం సంపత్కరం శుభం ।
భక్తాభీష్టప్రదం తస్మా - ద్ధ్యాయే త్తం విఘ్ననాయకమ్ ॥
ధ్యాయే  ద్గజాననం దేవం - తప్తకాంచన సన్నిభం ।
చతుర్భుజం మహాకాయం సర్వాభరణభూషితమ్ ॥
శ్రీవరసిద్ధివినాయకం ధ్యాయామి.
వినాయకుని ధ్యానించండి.

అత్రాఽఽ గచ్ఛ జగద్వంద్య్వ - సురరాజార్చితేశ్వర ।
అనాథనాథ సర్వజ్ఞ - గౌరీగర్భసముద్భవ ॥
శ్రీ వరసిద్ధి వినాయకం ఆవాహయామి.
వినాయకునికి స్వాగతం చెప్పండి.

మౌక్తికైః పుష్పరాగైశ్చ - నానారత్నైర్విరాజితం ।
రత్నసింహాసనం చారు - ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్ ॥
శ్రీ వరసిద్ధి వినాయకం ఆసనం సమర్పయామి.
వినాయకునికి ఆసనం చూపి అక్షంతలు వేయండి.

గౌరీపుత్ర! నమస్తేఽస్తు - శంకరప్రియనందన ।
గృహాణార్ఘ్యం మయాదత్తం - గంధపుష్పాక్షతైర్యుతం ॥
శ్రీ వరసిద్ధివినాయకం అర్ఘ్యం సమర్పయామి.
వినాయకునిపై నీళ్ళు చల్లండి.

గజవక్ర నమస్తేఽస్తు - సర్వాభీష్టప్రదాయక ।
భక్త్యాపాద్యం మయాదత్తం - గృహాణ ద్విరదానన ॥
శ్రీ వరసిద్ధివినాయకం పాద్యం సమర్పయామి.
వినాయకునిపై నీళ్ళు చల్లండి.

అనాథనాథ సర్వజ్ఞ - గీర్వాణపరపూజిత ।
గృహాణాఽఽ చమనం దేవ ! - తుభ్యం దత్తం మయా ప్రభో !
శ్రీ వరసిద్ధివినాయకం ఆచమనీయం సమర్పయామి.
వినాయకునిపై నీళ్ళు చల్లండి.

దధిక్షీరసమాయుక్తం - మధ్వాజ్యేన సమన్వితం ।
మధుపర్కం గృహాణేదం - గజవక్త్ర నమోఽస్తుతే ॥

శ్రీ వరసిద్ధి వినాయకం మధుపర్కం సమర్పయామి.
వినాయకునికి మధుపర్కాలు ఇవ్వండి.

స్నానం పంచామృతైర్దేవ - గృహాణ గణనాయక ।
అనాథనాథ సర్వజ్ఞ - గీర్వాణగణపూజిత ॥
శ్రీ వరసిద్ధివినాయకం పంచామృతస్నానం సమర్పయామి.
వినాయకునిపై పంచామృతం చల్లండి.

యా ఫలినీ ర్యా అఫలా - అపుష్పా యాశ్చ పుష్పిణీః ॥
బృహస్పతి ప్రసూతా - స్తానో ముంచన్త్వగ్ంహసః
శ్రీవరసిద్ధి వినాయకం ఫలోదకేన స్నాపయామి.
వినాయకునిపై నీళ్ళు చల్లండి.

గంగాదిసరస్వతీర్థేభ్య - ఆహృతైరమలై ర్జలైః ।
స్నానం కురుష్వ భగవ న్నుమాపుత్ర నమోఽస్తుతే ॥
శ్రీ వరసిద్ధి వినాయకం శుద్ధోదకస్నానం కారయామి.
వినాయకునిపై నీళ్ళు చల్లండి.

రక్తవస్త్రద్వయం చారు - దేవయోగ్యం చ మంగళం ।
శుభప్రదం గృహాణ త్వం - లంబోదర హరాత్మజ ॥
శ్రీ వరసిద్ధి వినాయకం వస్త్రయుగ్మం సమర్పయామి.
వినాయకునికి వస్త్రం సమర్పించండి.

రాజతం బ్రహ్మసూత్రం చ కాంచనం చోత్తరీయకం ।
గృహాణ దేవ సర్వజ్ఞ - భక్తానా మిష్టదాయక ॥
శ్రీ వరసిద్ధివినాయకం యజ్ఞోపవీతం సమర్పయామి.
వినాయకునికి యజ్ఞోపవీతం సమర్పించండి.

చందనాగరుకర్పూర - కస్తూరీకుంకుమాన్వితం ।
విలేపనం సురశ్రేష్ఠ! ప్రీత్యర్థం ప్రతిగృహ్యతామ్ ॥
శ్రీ వరసిద్ధి వినాయకం గంధాన్ ధారయామి.
వినాయకునికి గంధం పూయండి.

అక్షతాన్ ధవళాన్ దివ్యాన్ - శాలీయాన్ స్తండూలాన్ శుభాన్ ।
గృహాణ పరమానంద - శంభుపుత్ర నమోஉస్తుతే ॥
శ్రీ వరసిద్ధివినాయకం అలంకారార్థం అక్షతాన్ సమర్పయామి.
వినాయకునిపై అక్షింతలు వేయండి.

సుగన్ధాని చ పుష్పాణి - జాజీకుందముఖాని చ ।
ఏకవింశతి పత్రాణి - సంగృహాణ నమోஉస్తు తే ॥
శ్రీ వరసిద్ధివినాయకం పుష్పైః పూజయామి.
వినాయకునిపై పూవులు వేయండి.

అథాంగపూజ

| | |
|---|---|
| గణేశాయనమః | పాదౌపూజయామి ॥ |
| ఏకదంతాయ నమః | గుల్ఫౌ పూజయామి ॥ |
| శూర్పకర్ణాయ నమః | జానునీ పూజయామి ॥ |
| విఘ్నరాజాయ నమః | జంఘే పూజయామి ॥ |
| అఖువాహనాయ నమః | ఊరూ పూజయామి ॥ |
| హేరంబాయ నమః | కటిం పూజయామి ॥ |
| లంబోదరాయ నమః | ఉదరం పూజయామి ॥ |
| గణనాథాయ నమః | హృదయం పూజయామి ॥ |
| స్థూలకంఠాయ నమః | కంఠం పూజయామి ॥ |
| స్కందాగ్రజాయ నమః | స్కంధౌ పూజయామి ॥ |
| పాశహస్తాయ నమః | హస్తౌ పూజయామి ॥ |

| | |
|---|---|
| గజవక్త్రాయ నమః | వక్త్రం పూజయామి ॥ |
| విఘ్నహంత్రే నమః | నేత్రే పూజయామి ॥ |
| శూర్పకర్ణాయ నమః | కర్ణౌ పూజయామి ॥ |
| ఫాలచంద్రాయనమః | లలాటం పూజయామి ॥ |
| సర్వేశ్వరాయ నమః | శిరః పూజయామి ॥ |
| విఘ్నరాజాయ నమః | సర్వాణి అంగాని పూజయామి. |

## ఏకవింశతి పత్రపూజ

| | |
|---|---|
| సుముఖాయ నమః | మాచీపత్రేణ పూజయామి ॥ |
| గణాధిపాయ నమః | బృహతీపత్రేణ పూజయామి ॥ |
| ఉమాధిపాయ నమః | బిల్వపత్రేణ పూజయామి ॥ |
| గజాననాయనమః | దూర్వాయుగ్మేన పూజయామి ॥ |
| హరసూననే నమః | దుత్తూరపత్రేణ పూజయామి ॥ |
| లంబోదరాయ నమః | బదరీ పత్రేణ పూజయామి ॥ |
| గుహాగ్రజాయ నమః | అపామార్గపత్రేణ పూజయామి ॥ |
| గజకర్ణకాయనమః | తులసీపత్రేణ పూజయామి ॥ |
| ఏకదంతాయ నమః | చూతపత్రేణ పూజయామి ॥ |
| వికటాయనమః | కరవీర పత్రేణ పూజయామి ॥ |
| భిన్న దంతాయ నమః | విష్ణుక్రాంతపత్రేణ పూజయామి ॥ |
| వటవేనమః | దాడిమీ పత్రేణ పూజయామి ॥ |
| సర్వేశ్వరాయ నమః | దేవదారు పత్రేణ పూజయామి ॥ |
| ఫాలచంద్రాయ నమః | మరువకపత్రేణ పూజయామి ॥ |
| హేరంబాయ నమః | సింధువారపత్రేణ పూజయామి ॥ |
| శూర్పకర్ణాయనమః | జాజీపత్రేణ పూజయామి ॥ |
| సురాగ్రజాయ నమః | గణకీపత్రేణ పూజయామి ॥ |

ఇభవక్త్రాయ నమః అశ్వత్థపత్రేణ పూజయామి ॥

సురసేవితాయ నమః అర్జునపత్రేణ పూజయామి ॥

కపిలాయనమః అర్కపత్రేణ పూజయామి ॥

శ్రీ గణేశ్వరాయ నమః ఏకవింశతి పత్రైః పూజయామి.

## అష్టోత్తర శతనామావళి

ఓం గం వినాయకాయ నమః

ఓం విఘ్నరాజాయ నమః

ఓం గౌరీపుత్రాయ నమః

ఓం గణేశ్వరాయ నమః

ఓం స్కందాగ్రజాయ నమః

ఓం అవ్యయాయ నమః

ఓం పుతాయ నమః

ఓం దక్షాయ నమః

ఓం గణాధ్యక్ష్యాయ నమః

ఓం ద్విజప్రియాయ నమః

ఓం అగ్నిగర్భచ్ఛిదే నమః

ఓం ఇంద్ర శ్రీ ప్రదాయ నమః

ఓం వాణీ ప్రదాయ నమః

ఓం సర్వసిద్ధిప్రదాయ నమః

ఓం శర్వతనయాయ నమః

ఓం శర్వరీ ప్రియాయ నమః

ఓం సర్వాత్మకాయ నమః

ఓం సృష్టికర్త్రే నమః

ఓం దేవాయ నమః

ఓం అనేకార్చితాయ నమః

ఓం శివాయ నమః

ఓం శుద్ధాయ నమః

ఓం బుద్ధిప్రియాయ నమః

ఓం శాంతాయ నమః

ఓం బ్రహ్మచారిణే నమః

ఓం గజాననాయ నమః

ఓం ద్వైమాత్రేయాయ నమః

ఓం గజస్తుత్యాయ నమః

ఓం భక్తవిఘ్నవినాశనాయ నమః

ఓం ఏకదంతాయ నమః

ఓం చతుర్బాహవే నమః

ఓం చతురాయ నమః

ఓం శక్తి సంయుతాయ నమః

ఓం లంబోదరాయ నమః

ఓం శూర్పకర్ణాయ నమః

ఓం హరయే నమః

ఓం బ్రహ్మవిదుత్తమాయ నమః

ఓం కాలాయ నమః

ఓం గ్రహపతయే నమః

ఓం కామినే నమః

ఓం సోమసూర్యాగ్ని లోచనాయ నమః

ఓం పాశాంకుశధరాయ నమః

ఓం చండాయ నమః

ఓం గుణాతీతాయ నమః

ఓం నిరంజనాయ నమః

ఓం అకల్మషాయ నమః

ఓం స్వయంసిద్ధాయ నమః

ఓం సిద్ధార్చితపదాంబుజాయ నమః

ఓం బీజపూరఫలాసక్తాయ నమః

ఓం అవ్యక్తాయ నమః

ఓం వరదాయ నమః

ఓం శాశ్వతాయ నమః

ఓం కృతినే నమః

ఓం విద్వత్ప్రియాయ నమః

ఓం వీతభయాయ నమః

ఓం గదినే నమః

ఓం చక్రిణే నమః

ఓం ఇక్షుచాపభృతే నమః

ఓం శ్రీదాయ నమః

ఓం అజాయ నమః

ఓం ఉత్పలకరాయ నమః

ఓం శ్రీపతయే నమః

ఓం స్తుతిహర్షితాయ నమః

ఓం కులాద్రిభేత్త్రే నమః

ఓం జటిలాయ నమః

ఓం కలికల్మషనాశనాయ నమః

ఓం చంద్రచూడామణయే నమః

ఓం కాంతాయ నమః

ఓం పాపహారిణే నమః

ఓం సమాహితాయ నమః

ఓం ఆశ్రితాయ నమః

ఓం శ్రీకరాయ నమః

ఓం సౌమ్యాయ నమః

ఓం భక్త వాంఛితదాయకాయ నమః

ఓం శాంతాయ నమః

ఓం కైవల్యసుఖదాయ నమః

ఓం సచిదానందవిగ్రహాయ నమః

ఓం జ్ఞానినే నమః

ఓం దయాయుతాయ నమః

ఓం దాంతాయ నమః

ఓం బ్రహ్మద్వేషవివర్జితాయ నమః

ఓం ప్రమత్తదైత్యభయదాయ నమః

ఓం శ్రీకంఠాయ నమః

ఓం విబుధేశ్వరాయ నమః

ఓం రమార్చితాయ నమః

ఓం విధయే నమః

ఓం నాగరాజయజ్ఞోప వీతవతే నమః

ఓం స్థూలకంఠాయ నమః

ఓం త్రయీకర్త్రే నమః

ఓం సామఘోష ప్రియాయ నమః

ఓం పరస్మై నమః

ఓం స్థూలతుండాయ నమః

ఓం అగ్రణ్యే నమః

ఓం ధీరాయ నమః

ఓం వాగీశాయ నమః

ఓం సిద్ధిదాయకాయ నమః

ఓం దూర్వాబిల్వప్రియాయ నమః

ఓం అవ్యక్తమయూర్తయే నమః

ఓం అద్భుతమూర్తిమతే నమః

ఓం శైలేంద్రతనయోత్సంగ ఖేలనోత్సుకమానసాయ నమః

ఓం స్వలావణ్యసుధాసారజిత మన్మథవిగ్రహాయ నమః

ఓం సమస్తజగదాధారాయ నమః

ఓం మయినే నమః

ఓం మూషికవాహనాయ నమః

ఓం హృష్టాయ నమః

ఓం తుష్టాయ నమః

ఓం ప్రసన్నాత్మనే నమః
ఓం సర్వసిద్ధి ప్రదాయకాయ నమః

## ఉపచారాలు

దశాంగం గుగ్గులోపేతం సుగంధం సుమనోహరం ।
ఉమాసుత నమస్తుభ్యం - గృహాణ వరదో భవ ॥
శ్రీవరసిద్ధివినాయకాయ నమః ధూపమాఘ్రాపయామి
అగరవత్తులు వెలిగించండి.

సాజ్యం త్రివర్తిసంయుక్తం - వహ్నినా ద్యోతితం మయాః ।
గృహాణ మంగళం దీప - మీశపుత్ర నమోఽస్తుతే
శ్రీవరసిద్ధి వినాయకాయనమః దీపం దర్శయామి.
దీపం వెలిగించండి.

సుగంధాన్ సుకృతాంశ్చైవ - మోదకాన్ ఘృతపాచితాన్ ।
నైవేద్యం గృహ్యతాం దేవ - చణముద్గైః ప్రకల్పితాన్ ॥
భక్ష్యం భోజ్యం చ లేహ్యం చ - చోష్యం పానీయ మేవ చ ।
ఇదం గృహాణ నైవేద్యం - మయాదత్తం వినాయక ॥
శ్రీవరసిద్ధివినాయకాయనమః మహానైవేద్యం సమర్పయామి.
వంటకాలమీద పిండివంటలమీద నీళ్ళు చల్లి నైవేద్యం పెట్టండి.

పూగీఫల సమాయుక్తం నాగవల్లీ దళై ర్యుతం ।
ముక్తాచూర్ణ సంయుక్తం తాంబూలం ప్రతిగృహ్యతాం ॥
శ్రీవరసిద్ధివినాయకాయ నమః తాంబూలం సమర్పయామి.
తాంబూలం, సున్నం, వక్కలతో పెట్టండి.

సదానందద విఘ్నేశ - పుష్కలాని ధనాని చ ।
భూమ్యాం స్థితాని భగవన్ - స్వీకురుష్వ వినాయక ॥

శ్రీ వరసిద్ధి వినాయకాయనమః సువర్ణపుష్పం సమర్పయామి.
దేవునికి పుష్పాలు సమర్పించండి.

ఘృతవర్తిసహస్రైశ్చ - కర్పూరశకలైస్తథా ।
నీరాజనం మయాదత్తం - గృహాణవరదో భవ ॥
శ్రీవరసిద్ధివినాయకాయనమః నీరాజనం దర్శయామి
నీరజనానంతరం ఆచమనీయం సమర్పయామి
దేవునికి హారతి పట్టి నీళ్ళు చల్లండి.

## దూర్వాయుగ్మపూజ

ప్రతినామానికి గరిక పూసల జతతో (రెండు లేతగడ్డి ఆకులతో) ఈ క్రింది విధంగా పూజచేయండి.

గణాధిపాయ నమః దూర్వాయుగ్మం పూజయామి.
ఉమాపుత్రాయ నమః దూర్వాయుగ్మం పూజయామి.
అఖువాహనాయ నమః దూర్వాయుగ్మం పూజయామి.
వినాయకాయ నమః దూర్వాయుగ్మం పూజయామి.
ఈశ పుత్రాయ నమః దూర్వాయుగ్మం పూజయామి.
సర్వసిద్ధి ప్రదాయ నమః దూర్వాయుగ్మం పూజయామి.
ఏకదంతాయ నమః దూర్వాయుగ్మం పూజయామి.
ఇభవక్త్రాయ నమః దూర్వాయుగ్మం పూజయామి.
మూషికవాహనతాయ నమః దూర్వాయుగ్మం పూజయామి.
కుమారగురవే నమః దూర్వాయుగ్మం పూజయామి.
గణాధిప నమస్తేఽస్తు - ఉమాపుత్రాఘనాశన ॥
వినాయకేశతనయ - సర్వసిద్ధిప్రదాయక ॥
ఏకదంతైకవదన - తథా మూషికవాహన ।
కుమారగురవే తుభ్య - మర్పయామి సుమాంజలిమ్ ॥
శ్రీవరసిద్ధి వినాయకాయనమః మంత్రపుష్పం సమర్పయామి.
దేవుని పూలతో అలంకరించండి.

ప్రదక్షిణం కరిష్యామి - సతతం మోదకప్రియ ।
నమస్తే విఘ్నరాజాయ నమస్తే విఘ్ననాశన ॥
శ్రీవరసిద్ధివినాయకాయనమః ఆత్మప్రదక్షిణ నమస్కారాం సమర్పయామి.
దేవునిపై పూలు వేసి ప్రదక్షిణ చేయండి.

అర్ఘ్యం గృహాణ హేరంబ - సర్వభద్రప్రదాయక ।
గంధపుష్పాక్షతైర్యుక్తం - పాత్రస్థం పాపనాశన ॥
శ్రీవరసిద్ధివినాయకాయనమః పునరర్ఘ్యం సమర్పయామి
దేవుని ముందుపళ్ళెంలో వదలండి.

## వినాయక ప్రార్థన

నమస్తుభ్యం గణేశాయ - నమస్తే విఘ్ననాశన ।
ఈప్సితం మే వరం దేహి - పరత్ర చ పరాం గతిమ్ ॥
వినాయక నమస్తుభ్యం సతతం మోదకప్రియ ।
నిర్విఘ్నంకురు మే దేవ - సర్వకార్యేషు సర్వదా ॥

చేతిలోపూలు అక్షింతలు పట్టుకుని ప్రదక్షిణ చేస్తూ ఇలాచదవండి
యానికాని  చ పాపాని జన్మాంతర కృతాని చ ।
తాని తాని ప్రణశ్యంతి ప్రదోణ పదే పదే ॥
పాపోహం పాపకర్మాహం పాపాత్మా పాపసంభవః ।
త్రాహి మాం కృపయాదేవ శరణాగతవత్సల ॥
అన్యథా శరణం నాస్తి త్వమేవ శరణం మమ ॥
తస్మా త్కారుణ్యాభావేన రక్ష రక్ష వినాయక ॥
శ్రీవరసిద్ధి వినాయకాయ నమః ఆత్మప్రదక్షిణం సమర్పయామి.

## ఓం శ్రీ విఘ్నేశ్వరాయనమ:

## విఘ్నేశ్వరుని కథ

సూత మహాముని శౌనకాది మహామునులకు విఘ్నేశ్వరుని కథ ఇలా చెప్పెను.

పూర్వము గజరూపము గల రాక్షసేశ్వరుడు శివుని కొరకు ఘోర తపస్సు చేసాడు. అతని తపస్సుకి మెచ్చి పరమేశ్వరుడు ప్రత్యక్షమై 'భక్తా! ఏమి నీ కోరిక' అని అడుగగా 'స్వామీ నీవు ఎల్లప్పుడు నాలోనే ఉండాలి' అని కోరెను. భక్త సులభుడైన శివుడు గజాసురుని కడుపులో ప్రవేశించి చల్ల కదలకుండ ఉన్నాడు.

కొన్నాళ్ళకు పార్వతీ దేవికి ఈ వార్త తెలిసి, చాలా విచారించి, వెంటనే విష్ణుమూర్తిని ప్రార్థించి విషయము వివరించింది. 'ఓ దేవదేవా! అంతకు ముందు కూడా మీరే నా భర్తను యుక్తితో భస్మాసురుడి బారి నుంచి రక్షించారు. ఇప్పుడు కూడా మీరే ఏదైనా ఆలోచించాలి' అని వేడుకుంది. శ్రీహరి ఆమెకి ధైర్యం చెప్పి పంపించేశాడు.

శ్రీహరి బ్రహ్మాది దేవతలను పిలిచి గజాసురుని ఓడించటానికి గంగిరెద్దు మేళమే సరియైనదిగా భావించాడు. నందిని గంగిరెద్దుగా ముస్తాబుచేసి, బ్రహ్మాది దేవతలను కూడా ఒక్కో వాద్యం వాయించమని చెప్పి, తాను కూడ చిరుగంటల సన్నాయి తీసుకున్నాడు. అందరు కలిసి గజాసురు పురమునకి వెళ్ళి సన్నాయి వాయించుతూ, నందిని ఆడించారు. దానికి తన్మయుడైన గజాసురుడు 'మీకేం కావాలో కోరుకోండ' న్నాడు. విష్ణుమూర్తి ఇది శివుని వాహనమైన నంది అది శివుని వెతుక్కుంటూ వచ్చింది. కాబట్టి శివుణ్ణిచ్చేయి అన్నాడు. వెంటనే ఆ కోరిక కోరింది వేరెవరో కాదు రాక్షసులను చంపే సాక్షాత్తు శ్రీమహావిష్ణువే అని గ్రహించాడు. తనకిక మరణం తథ్యం అని గ్రహించి, శివుడితో 'నా శిరస్సు లోకమంతా పూజించేలాగా చేయుము. నా చర్మము ధరించుము' అని వేడుకున్నాడు. విష్ణుమూర్తి అతనికి అభయ హస్తమిచ్చి నందికి సాజ్ఞ చేసాడు. నంది తన కొమ్ములతో గజాసురుని చీల్చి చంపాడు. బయటికి వచ్చిన శివుడు శ్రీహరిని స్తుతించాడు. అప్పుడు విష్ణుమూర్తి 'ఇలా అపాత్రదానము చేయకూడదు. దుష్టుల కిలాంటి వరాలిస్తే పాముకి పాలుపోసి పెంచినట్టవుతుంది' అని చెప్పాడు. విష్ణువు తదితరులు వైకుంఠానికి, శివుడు, నంది కైలాసానికి వెళ్ళారు.

## వినాయక జననము

కైలాసములో పార్వతీదేవి శివునిరాక గురించి విని, సంతోషించి తలారా స్నానం చేయటానికి నలుగు పెట్టుకుని ఆ నలుగుతో ఒక బాలుడుని తయారు చేసి అతనికి ప్రాణం పోసి ద్వారం దగ్గర కాపలా ఉంచింది. ఎవరినీ రానివ్వద్దని చెప్పింది. ఆ బాలుడు పరమేశ్వరునే ఎదుర్కొని తల్లి ఆనతిని నెరవేర్చాడు. ఆ బాలుని దిక్కారానికి కోపం వచ్చిన శివుడు అతని తల నరికేసి లోపలికి వెళ్ళాడు.

అప్పటికే పార్వతీదేవి స్నానం ముగించి చక్కగా అలంకరించుకుని పతి దేవునికోసం ఎదురు చూస్తోంది. శివునికి ఎదురెళ్ళి ప్రియ సంభాషణలు చేస్తూండగా ద్వారం దగ్గర ఉన్న బాలుడి విషయం

వచ్చింది. శివుడు చేసిన పని విని ఎంతో దు:ఖించగా, శివుడు కూడా చింతించి, గజాసురుని శిరస్సు పెట్టి బ్రతికించాడు. అందువల్ల 'గజాననుడు' గా పేరు పొందాడు. అతని వాహనము అనింద్యుడనే ఎలుక. గజాననుడు తల్లిదండ్రులను భక్తిగా కొలుచుకునేవాడు.

కొన్నాళ్ళకు పార్వతీ పరమేశ్వరులకు కుమారస్వామి పుట్టాడు. అతని వాహనము నెమలి. అతను మహాబలశాలి.

## విఘ్నేశాధిపత్యము

ఒకరోజు దేవతలు, మునులు, మనుష్యులు పరమేశ్వరిని దగ్గర కెళ్ళి 'మాకు ఏపని చేసినా విఘ్నం రాకుండా కొలుచుకోటానికి ఒక దేవుడ్ని కనికరించమ'ని కోరారు.

ఆపదవికి గజాననుడు, కుమారస్వామి ఇద్దరూ పోటీ పడ్డారు. ఆ సమస్య పరిష్కరించటానికి శివుడు 'మీలో ఎవరైతే ముల్లోకములోని అన్ని పుణ్యనదులలో స్నానంచేసి ముందు వస్తారో వాళ్ళే ఈ పదవికి అర్హులు' అన్నాడు. దానికి అంగీకరించిన కుమారస్వామి వెంటనే తన నెమలి వాహనమెక్కి వెళ్ళిపోయాడు. గజాననుడు మాత్రం చిన్నబోయిన మొహంతో 'తండ్రీ ! నా బలాబలాలు తెలిసే మీరిలాంటి షరతు విధించటం సబబేనా. నేను మీ పాదసేవకుడిని కదా ! నామీద దయతలిచి ఏదైనా తరుణోపాయం చెప్పమ'ని కోరాడు. అంతట శివుడు దయతో ఈ మంత్రం చెప్పాడు.

'సకృన్ నారాయణే త్యుక్త్వా పుమాన్ కల్పశత త్రయం !

గంగాది సర్వతీర్థేషు స్నాతో భవతి పుత్రక !'

కుమారా! ఇది నారాయణ మంత్రం ! ఇది ఒకసారి జపిస్తేనే మూడు వందల కల్పంబు పుణ్యనదులలో స్నానం చేసినట్టవుతుంది అన్నాడు. షరత్తు విధించిందీ తన తండ్రే, తరుణోపాయం చూపించిందీ తన తండ్రే కాబట్టి ఇంక నేను గెలవగలనో లేదో, కుమారస్వామి తిరుగుతుంటే నేను ఇక్కడే ఉండి ఎలా గెలుస్తాను అన్న శంకలు పెట్టుకోకుండా, ఆ మంత్రం మీద పూర్తి నమ్మకం ఉంచి ఆ మంత్రమును భక్తి శ్రద్ధలతో జపించుచూ, కైలాసములోనే ఉండిపోయాడు.

అక్కడ పాపం కూమారస్వామికి గంగానది మొదలు, ఏ నదికెళ్ళినా మూడు కోట్ల యాభయిలక్షల నదులలో అప్పటికే గజాననుడు ఆ నదిలో స్నానం చేసి తనకెదురు వస్తున్నట్లు కనిపించేవాడు. అన్ని అయి కైలాసానికి వచ్చేసరికి అన్నగారు తండ్రి పక్కనే ఉన్నాడు. తన అహంకారానికి చింతించి, 'తండ్రీ ! అన్నగారి మహిమ తెలియక ఏదో అన్నాను. నన్ను క్షమించి అన్నకీ ఆధిపత్యము ఇవ్వండి' అన్నాడు.

ఆ విధంగా భాద్రపద శుద్ధ చవితిరోజు గజాననుడు విఘ్నేశ్వరుడయ్యాడు. ఆ రోజు అన్ని దేశాలలో విఘ్నేశ్వరునికి భక్తులందరు అనేక రకాల పిండి వంటలు సమర్పించుకున్నారు. కుడుములు, టెంకాయలు, పాలు, తేనె, అరటిపళ్ళు, పానకము, వడపప్పు ఎన్నో పిండివంటలు సమర్పించారు. విఘ్నేశ్వరుడు తృప్తిపడి తిన్నంత తిని, తన వాహనానికి పెట్టి, తీసుకెళ్ళ గలిగినంత తీసుకుని భుక్తాయాసంతో చీకటి పడేవేళకి కైలాసం చేరుకున్నాడు. ఎప్పటిలాగా తల్లి దండ్రులకి వంగి నమస్కారం పెట్టబోతే తన వల్లకాలేదు. చేతులసలు నేల కానితేనా ? పొట్ట వంగితేనా ? ఇక్కడ ఇతను ఇలా అవస్థ పడుతుంటే శివుని శిరస్సుమీద ఉన్న చంద్రుడు పకా పకా నవ్వాడు. 'నరుడికంటికి నల్లరాయి పగులు తుందం'టారు. అతని చూపు సోకి వినాయకుడి పొట్ట పగిలి, కుడుములన్నీ దొర్లుకుంటూ బయటికి వచ్చేసాయి. అతడు చనిపోయాడు.

'రాజు తల్చుకుంటే దెబ్బలకు కొదవా?' పార్వతీ దేవి దు:ఖించుచూ చంద్రుని శపించింది 'ఓరి పాపాత్ముడా ! నీ చూపు తగిలి నాకొడుకు మరణించాడు. అందుకని నిన్ను చూసిన వాళ్ళు పాపాత్ములై నీలాపనిందలు పొందుతారు'.

## ఋషి పత్నులు నీలాపనిందలు పొందుట

ఆ సమయములోనే సప్త ఋషులు యజ్ఞము చేస్తూ తమ భార్యలతో అగ్ని ప్రదక్షిణాలు చేస్తున్నారు. అగ్ని దేవుడు ఆ ఋషి పత్నులను చూసి మోహించాడు కాని ఋషులు శాపాలకి భయపడ్డాడు. అతని కోరిక గ్రహించిన అతని భార్య ఒక్క అరుంధతీ రూపము తప్ప మిగతా అందరి రూపమూ ధరించి అతనికి ప్రియము చేసింది. ఋషులది చూసి తమ భార్యలేనని భావించి వాళ్ళని వదిలేసాడు. దీనికి కారణము వాళ్ళు చంద్రుని చూడటమే !

దేవతలు, మునులు వెళ్ళి శ్రీమహావిష్ణువుకి విన్న వించుకుంటూ ఆయన సర్వజ్ఞుడు కాబట్టి అసలు విషయం తెలుసుకుని ఋషులకు వివరించి వాళ్ళకోపం పోగొట్టాడు. కైలాసమున కొచ్చి విఘ్నేశ్వరుడిని బ్రతికించాడు. అప్పుడు దేవతలు మొదలగు వారంతా 'ఓ పార్వతీ! నీవిచ్చిన శాపము వల్ల లోకానికే ముప్పు. నీ శాపాన్ని ఉపసంహరించు' అన్నారు. పార్వతి కూడా తన కుమారుని ముద్దాడి 'ఏరోజైతే చంద్రుడు నా కుమారుడ్ని చూసి నవ్వాడో ఆ రోజు చంద్రుని చూడరాదు' అని శాపావకాశము నిచ్చింది. ఆ రోజు భాద్రపద శుద్ధ చతుర్థి. ఆరోజు చంద్రుని చూడకుండా అందరూ జాగ్రత్తగా ఉన్నారు. ఇలా కొన్నాళ్ళు జరిగింది.

## శమంతకోపాఖ్యానము

ద్వాపర యుగములో ద్వారకలోనున్న కృష్ణుడి దగ్గరకు నారదుడు వచ్చి ఆ కబురూ ఈ కబురూ చెప్పి చంద్రుని మీద శాపం విషయం కూడా చెప్పాడు. 'ఆ శాపం పొందిన వినాయక చవితి రోజు ఈ రోజే

కాబట్టి నేను తొందరగా వెళ్ళాలి' అనేసి స్వర్గానికి వెళ్ళిపోయాడు. కృష్ణుడు కూడా ప్రజలందరికి చంద్రుడ్ని చూడద్దని చాటింపు వేసాడు. అతనికి పాలంటే ప్రీతి కదా ! తనే స్వయంగా పాలుపితుకుదామని, ఆకాశం కేసి చూడకుండా ఆవు దగ్గరకెళ్ళి పాలు పితుకుతుంటే పాలలో చంద్రబింబం కనిపించింది 'హతవిధీ! నేనేమి నీలాప నిందలు పడాలో కదా!' అనుకున్నాడు.

కొన్నాళ్ళకు సత్రాజిత్తు శ్రీకృష్ణుడి దగ్గరికి వచ్చాడు. అతని దగ్గర శమంతక మణి ఉన్నది. అది సూర్యవరము వల్ల పొందాడతడు. శ్రీకృష్ణుడది చూసి ముచ్చటపడి తనకిమ్మని అడిగాడు. 'అది రోజుకు ఎనిమిది బారువులు బంగారము నిస్తుంది. అలాటిది ఏ మూర్ఖుడు కూడా వదులుకోడు' అన్నాడు సత్రాజిత్తు. దాంతో శ్రీకృష్ణుడు ఊరుకున్నాడు.

ఒకరోజు సత్రాజిత్తుని తమ్ముడు ప్రసేనుడు ఆ మణిని కంఠంలో ధరించి వేటాడటానికి అడవికి వెళ్ళాడు. అక్కడ ఒక సింహం ఆమణిని చూసి మాంసమనుకుని అతనిని చంపి మణిని తీసుకొని పోతుండగా జాంబవంతుడనే ఒక భల్లూకము సింహమును చంపి మణిని తన గుహకు తీసుకొని పోయి తన కూతురికి ఆట వస్తువుగా యిచ్చింది. ఇదంతా తెలియని సత్రాజిత్తు 'ఇంకేముంది మణి నివ్వలేదనే కోపంతో శ్రీకృష్ణుడే నా తమ్ముడ్ని చంపి మణి తీసుకున్నాడ'ని చాటింపు వేసాడు. శ్రీకృష్ణుడు 'తను భయపడినట్టుగా నీలాపనిందలు రానేవచ్చాయి. దానినెలాగైనా రూపుమాపాలని సంకల్పం చేసి అడవిలోకి వెళ్ళి వెతకటం మొదలెట్టాడు. అక్కడ ప్రసేనుడి శవం, సింహం అడుగుజాడలు, గుహవైపుకి భల్లూకం అడుగు జాడలు కనిపించాయి.

ఆ దారి వెంట పోయి గుహలోకి వెళ్ళి ఉయ్యాలకు కట్టి ఉన్న మణి ని తీసుకొని వస్తుంటే ఎవరో వింత మనిషి వచ్చాడని జాంబవతి కేకలు వేసింది.

అది విన్న జాంబవంతుడు కోపంగా శ్రీహరి మీదకి లంఘించి యుద్ధం చేసాడు. వాళ్ళిద్దరి మధ్య యిరువయ్యెనిమిది రోజులు రాత్రింబగళ్ళు హోరాహోరి ముష్టి యుద్ధం జరిగింది. రాను రాను జాంబవంతుడు క్షీణించటం మొదలెట్టాడు. అప్పుడతను తనతో యుద్ధం చేస్తున్నది ఎవరో కాదు త్రేతాయుగంలో రావణాసురుని సంహరించిన శ్రీరామ చంద్రుడే యని గ్రహించాడు. వెంటనే చేతులు జోడించి 'దేవాదిదేవా! ఆర్తజనరక్ష! నిన్ను త్రేతాయుగంలో భక్త జన పాలకులైన శ్రీరామ చంద్రునిగా గుర్తించారు. ఆ జన్మలో నీవు నామీద అభిమానంతో కోరిక కోరుకోమంటే నేను తెలివి తక్కువగా నీతో ద్వంద్వ యుద్ధం చేయాలని కోరుకున్నాను. మీరు ముందు ముందు తీరుతుందన్నారు. అప్పటినుంచి మీ నామస్మరణ చేస్తూ మీకోసం ఎన్నో యుగాలుగా ఎదురు చూస్తున్నాను. నాయింటికే వచ్చి నాకోరిక

నెరవేర్చారు. ధన్యుడిని స్వామీ నాలో శక్తి క్షీణిస్తోంది. జీవితేచ్ఛ నశిస్తోంది నా అపచారము మన్నించి నన్ను కాపాడు. నీవే తప్ప నిత: పరంబెరుగను' అని పరిపరి విధాల ప్రార్థించాడు.

శ్రీకృష్ణుడు దయతో జాంబవంతుడి శరీరమంతా తన చేత్తో నిమిరి 'జాంబవంతా! శమంతక మణిని అపహరించానన్న నింద నామీద వచ్చింది. దాన్ని రూపమాపటానికి వచ్చాను. నువ్వు ఆ మణి నిస్తే నేవస్తాను' అన్నాడు. జాంబవంతుడు సంతోషంగా మణిని, తన మణియైన జాంబవతినీ కూడా కానుకగా ఇచ్చాడు.

తనతో వచ్చిన తన బంధుమిత్ర సైన్యంతో, శమంతకమణితో, జాంబవతితో సత్రాజిత్తు దగ్గరకెళ్ళి అందరి సమక్షంలో జరిగింది వివరించాడు. సత్రాజిత్తు పశ్చాత్తాపం చెంది లేని పోని నిందలు వేసినందుకు క్షమాపణ కోరాడు. ఆ పాపపరిహారంగా తన కుమార్తె అయిన సత్యభామనీ భార్యగా స్వీకరించి ఆ మణిని కూడా కానుకగా ఇచ్చాడు. శ్రీకృష్ణుడు సత్యభామని స్వీకరించి, మణిని మృదువుగా తిరస్కరించాడు.

ఒక శుభముహూర్తమున శ్రీకృష్ణుడు సత్యభామని, జాంబవతినీ పెళ్ళాడాడు. దానికి వచ్చిన దేవాది దేవతలు, ఋషులు శ్రీకృష్ణునితో స్వామీ! మీరు సమర్థులు కనుక నీలాపనిందలు తొలగించుకుని లాభము పొందారు. మాబోటి అల్పుల మాటేమిటి? అన్నారు. శ్రీహరి వారియందు దయతలిచి 'భాద్రపద శుద్ధ చవితిరోజు ప్రమాదవశమున చంద్ర దర్శనము అయినా, ఆరోజు ప్రొద్దున గణపతిని యథావిధిగా పూజించి శమంతకమణి కథను విని పూజాక్షింతలు తనమీద వేసుకుంటే ఎటువంటి అపనిందలు పొందరుగాక' అని ఆనతీయగా దేవతలు, మునులు సంతోషించారు.

'కాబట్టి మునులారా! అప్పటినుంచి ప్రతి సంవత్సరము భాద్రపద శుద్ధ చతుర్థిరోజు దేవతలు, మహర్షులు, మనుష్యులు అందరు తమ తమ శక్తి కొద్దీ గణపతిని పూజించి తమ తమ కోరికలను నెరవేర్చుకుంటూ సుఖంగా ఉన్నారు' అన్నాడు సూత మహాముని శౌనకాది మునులతో !

సర్వేజనా సుఖినో భవంతు.